క్లుప్తంగా

ఇంటర్వ్యూలు వాయిదా

అశ్వారావుపేటరూరల్: అశ్వారావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టులకు అభ్యర్థుల ఇంటర్వ్యూలను వాయిదా వేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.గోపి ఓ ప్రకటనలో తెలిపారు. నేడు(శుక్రవారం) జరగాల్సిన ఇంటర్వ్యూలను భారీ వర్షాల కారణంగా రద్దు కాగా.. ఆయా ఖాళీ పోస్టులకు దరఖాస్తు చేసేందుకు గడవును సెప్టెంబర్ 1వ తేదీ వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. కాగా, ఖాళీ పోస్టులకు అర్హత ఉన్న అభ్యర్థులు సత్తుపల్లిలోని జేవీఆర్ డిగ్రీ కళాశాలలో తమ దరఖాస్తులను అందించాలని, ఇంటర్వ్యూ నిర్వహించే తేదీని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఫోన్ ద్వారా త్వరలోనే సమాచారం ఇస్తామని తెలిపారు.

అర్హులకే ఇళ్లు ఇవ్వాలి

చంద్రుగొండ: అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని మండలంలోని తిప్పనపల్లి గ్రామానికి చెందిన పేదలు పంచాయతీ కార్యాలయం ఎదుట గురువారం నిరసన వ్యక్తం చేశారు. పంచాయతీకి 130 ఇళ్లు మంజూరవగా.. అందులో అనర్హులే ఎక్కువ మంది ఉన్నారని వారు ఆరోపించారు. అర్హులైన జాబితాలో సైతం డబ్బులు ఇస్తేనే ఇల్లు వస్తోందని ఆరోపించారు. అధికారులు విచారణ జరిపి పేదలకు న్యాయం చేయాలని వారు కోరారు.

దాడికి ఖండన

భద్రాచలంటౌన్: హైదరాబాద్‌లో అడిషనల్ ఇండస్ట్రియల్ అధికారి రాజ్‌కుమార్‌పై అమానుషంగా దాడి చేసి గాయపరచడాన్ని మాలమహానాడు జిల్లా కార్యదర్శి అల్లాడి పాల్‌రాజ్ గురువారం ఓ ప్రకటనలో ఖండించారు. విధులకు వెళ్తున్న దళిత ఉద్యోగి రాజ్ కుమార్‌పై విచక్షణారహితంగా దాడి చేసి, మొహంపై పిడుగులు గుద్ది 9 కుట్లు పడే విధంగా చేసిన వారిపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

'ఉల్లాస్' కార్యక్రమం

మణుగూరురూరల్: మండలంలోని కూనవరం గ్రామపంచాయతీలో ఉన్న మండల ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం నవభారత్ సాక్షరత(ఉల్లాస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మీరాహుస్సేన్ మాట్లాడుతూ.. మహిళా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

మణుగూరురూరల్: మండలంలోని ముత్యాలమ్మనగర్ గ్రామపంచాయతీ సంతోష్‌నగర్ ప్రాంతంలో ఉన్న శ్రీవిద్యాభ్యాస(బాలవెలుగు) పాఠశాలకు ఆస్ట్రేలియాలో స్థిరపడిన భవాని వైష్ణవి–రాజేష్ దంపతులు.. తమ కుమార్తె అద్వైత అన్నపూర్ణ పుట్టిన రోజు సందర్భంగా గురువారం 50కేజీల బియ్యాన్ని వితరణగా అందజేశారు. ఈ వితరణను సింగరేణి ఆస్పత్రి అనస్తీషియా డాక్టర్‌ఎం అన్నపూర్ణ చేతుల మీదుగా అందించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు సహపంక్తి భోజనాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగరేణి సేవా సమితి సభ్యుడు ఎస్‌డి.నాసర్‌పాషా, గోపిశెట్టి పద్మావతి, గోపిశెట్టి శివయ్య, ఏరియా సేవా కార్యదర్శి షేక్ షాకీరా, సభ్యులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థను మెరుగుపరచాలి



మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

గుండాల: తెలంగాణ రాష్ట్రంలో శిథిలమైన విద్యావ్యవస్థను బాగుపర్చాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యార్థి పోరుబాట యాత్ర గురువారం గుండాలకు చేరుకుంది. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 15 శాతం బడ్జెట్ కేటాయిస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం.. మూడు సార్లు ప్రవేశ పెట్టిన బడ్జెట్ సమావేశాల్లో 7 శాతానికి మించి బడ్జెట్‌ను కెటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు మునిగెల శివ ప్రసాద్, బానోత్ నరెందర్, మాస్‌లైన్ నాయకులు మాచర్ల సత్యం, కొమరం శాంతయ్య, వాంకుడోత్ అజయ్, మంగయ్య, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

మణుగూరుటౌన్: ఈ నెల 30, 31 సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ 26వ మహాసభలను విజయవంతం చేయాలని ఏరియా హెచ్ఎంఎస్ ఉపాధ్యక్షురాలు కొడిపల్లి శ్రీలత అన్నారు. ఈ మేరకు బుధవారం జేబీసీసీఐ మెంబర్ హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో ఏరియా కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో రకీబ్, సంజీవ్‌కుమార్, షబ్బీర్‌పాషా, రమేశ్ ఉన్నారు.

ఏకధాటిగా కుండపోత

- పొంగిన వాగులు.. నీటమునిగిన చప్టాలు
- ఇళ్లలోకి చేరిన వరద.. విరిగిపడిన వృక్షాలు

అల్పపీడనం ప్రభావంతో అశ్వారావుపేట, పినపాక నియోజకవర్గాల్లో రెండు రోజులుగా వర్షం కుండపోతగా కురుస్తోంది. చెరువులు, కుంటలు నిండిపోయాయి. వాగులు వంకలు పొంగిపొర్లాయి. చప్టాలు నీటమునిగి కొన్నిచోట్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పల్లెల్లోని లోతట్టు ప్రాంతాలు, పంటపొలాల్లో వరదనీరు చుట్టుముట్టింది. అంతర్గత రోడ్లు జలమయమయ్యాయి. పలుచోట్ల చెట్లు నేలమట్టమవడంతో వాహనాల రాకపోకలు కొంత సమయం నిలిచిపోయాయి.

– సాక్షి నెట్‌వర్క్



అశ్వారావుపేటరూరల్: అలుగు పారుతున్న వెంకమ్మ చెరువు





దమ్మపేట: నెమలిపేటలో అంతర్గత సీసీ రోడ్లుపై, ఇళ్ల మధ్య ప్రవహిస్తున్న వరద నీరు



అశ్వారావుపేటరూరల్: పెదవాగు ప్రాజెక్ట్ గేట్ల నుంచి పారుతున్న వరదనీరు



చంద్రుగొండ: నీటమునిగిన వరిపంట



అశ్వారావుపేటరూరల్: గాండ్రాల స్టేజ్ వద్ద ప్రధాన రహదారిపై కూలిన చింతచెట్టు



దమ్మపేట: వరద ఉధృతిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, నాయకులు



గుండాల: లోలెవల్ వంతెనపై ఉధృతంగా పారుతున్న కిన్నెరసాని



గుండాల: కిన్నెరసాని వంతెనపై మొద్దులను తొలగిస్తున్న సీఐ, స్థానికులు



కరకగూడెం: ఉప్పొంగి ప్రవహిస్తున్న పెద్దవాగు

సైబర్ నేరాలపై అవగాహన



మణుగూరురూరల్: సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న సీఐ నాగబాబు

మణుగూరురూరల్: సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మాదకద్రవ్యాలను నిర్మూలనకు పాటుపడాలని మణుగూరు సీఐ నాగబాబు ప్రజలకు సూచించారు. గురువారం పోలీస్ స్టేషన్ ఆవరణలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ నాగబాబు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ తమ వివరాలను కానీ, బ్యాంక్ ఖాతా ఓటీపీలను ఎవరికీ చెప్పొద్దని, మొబైల్ ఫోన్లను వచ్చే తెలియని లింకులను, ఏపీకే ఫైల్స్‌ను ఓపెన్ చేయొద్దని సూచించారు. అలాగే విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మణుగూరు ఎస్సై రంజిత్, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

కరకగూడెం: మండలంలోని పలు రద్దీ ప్రాంతాల్లో సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై గురువారం స్థానిక పోలీసులు అవగాహన కల్పించారు. యువత డ్రగ్స్‌కి బానిస కాకుండా ఉండాలని సూచించారు. అలాగే అపరిచితుల పంపే లింకులు, ఫోన్ కాల్స్, బ్యాంక్ డీటెయిల్స్ పంచుకోవడం వల్ల మోసాలకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కొత్త చట్టాల ప్రకారం కఠిన శిక్షలు అమల్లోకి వచ్చాయని హెచ్చరించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సంపత్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బషీర్‌బాగ్ అమరవీరులకు నివాళి

2000 సంవత్సరంలో నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం.. ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గి విద్యుత్ చార్జీలను పెంచింది. ఆ చార్జీలను ఉపసంహరించుకోవాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రజలు నిరసనలు చేపడితే.. హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ వద్ద వారిపై ఆ ప్రభుత్వం కాల్పులు జరిపింది. కాల్పుల్లో మృతి చెందిన ముగ్గురిని స్మరిస్తూ.. గురువారం సీపీఎం ఆధ్వర్యంలో నాయకులు నివాళులర్పించారు.



ములకలపల్లి: నివాళులర్పిస్తున్న కనకయ్య

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అమరులను నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, కే బ్రహ్మచారి,జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: మండలంలోని మారాయిగూడెం గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో అమరుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాటి ఘటనను వివరించారు. పార్టీ సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యుడు ఎలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, నాయకులు పాల్గొన్నారు.

ములకలపల్లి: మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన బషీర్‌బాగ్ అమరవీరుల వర్ధంతి సభలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నవరపు కనకయ్య పాల్గొని మాట్లాడారు. అమరవీరుల చిత్రటాపలకు పూలమాల వేసి, అంజలి ఘటించారు.

ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

కరకగూడెం: మండలంలోని 16 గ్రామ పంచాయతీలతో పాటు పోలింగ్ కేంద్రాల్లో గ్రామపంచాయతీకి ఎన్నికలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితా వార్డుల వారీగా గురువారం పంచాయతీ, రెవెన్యూ అధికారులు విడుదల చేశారు. ఈ జాబితాలో ఏమైనా తప్పులు, మార్పులు, చేర్పులు ఉంటే వాటిని సవరించుకోవడానికి ప్రజలకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఓటర్ జాబితాకు సంబంధించిన ఏమైనా అభ్యంతరాలు ఉంటే.. గ్రామపంచాయతీల వద్ద లిఖితపూర్వకంగా తెలపాలని, ఈ అభ్యంతరాలను వచ్చే ఈ నెల 30 వరకు స్వీకరిస్తామని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మణుగూరురూరల్: మండలంలోని 14 గ్రామపంచాయితీల్లోని ప్రజలకు సంబంధించి ముసాయిదా ఓటర్ల జాబితాను తయారు చేసినట్లు ఎంపీడీఓ టి.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆ జాబితాను మణుగూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయ నోటీస్ బోర్డులో ఉంచారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ముసాయిదా ఓటర్ జాబితాపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే ఈ నెల 30వ తేదీ వరకు స్వీకరించనున్నామని, 31న అభ్యంతరాలను పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ పి.వెంకటేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ములకలపల్లి: మండలపరిధిలోని కమలాపురం గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల అధ్యయనంలో భాగంగా గురువారం క్షేత్రస్థాయిలో గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డబుల్ బెడ్రూం ఇళ్లు నాసికరంగా నిర్మించారని, చిన్నపాటి వర్షాలకే ఇళ్లు కురుస్తున్నాయని అన్నారు. సీసీ రోడ్లు వేయకపోవడంతో, వీధులన్నీ బురదమయంగా మారుతున్నాయని అన్నారు. అధికారులు స్పందించి, సత్వర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, గొగ్గెల ఆదినారాయణ, గౌరి నాగేశ్వరరావు, నిమ్మల మధు, కుంజా రామ్మూర్తి పాల్గొన్నారు.

ప్రత్యేక కార్యాచరణతో అభివృద్ధి పనులు



బూర్గంపాడు: ఎమ్మెల్యే పాయంకు వినతిపత్రం అందిస్తున్న నకిరిపేట గ్రామ మహిళలు

బూర్గంపాడు: ప్రత్యేక కార్యాచరణతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సారపాక, తాళ్లగొమ్మూరులలో నిర్మించిన సీసీ రోడ్లను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లోని అంతర్గత రహదారులను దశలావారీగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సందర్భంగా నకిరిపేట గ్రామానికి చెందిన మహిళలు ఎమ్మెల్యేను కలసి తమ గ్రామంలోని సమస్యలను విన్నవించి వినతిపత్రం అందజేశారు. అనంతరం గోదావరి వరదను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం.. ఫోన్‌లో జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి వరద పరిస్థితిపై ఆరా తీశారు. వర్షాలు, వరదల నేపథ్యంలో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన వారికి అందుబాటులో ఉండి సాయమందించాలని సూచించారు. ఆయా కార్యక్రమాలలో తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ జమలారెడ్డి, ఎంపీఓ బాలయ్య, డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ చారి, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పినపాక: మండల పరిధిలోని సింగిరెడ్డిపల్లి, ముద్దులగూడెం, బిసువారిగూడెంలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటించి.. సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం సింగిరెడ్డిపల్లి పంచాయతీలు నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మలను ఆయన పరిశీలించారు. ప్రతి ఒక్కరూ నాణ్యతతో ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సునీల్, తాసిల్దార్ గోపాలకష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఏకలవ్య'లో వైద్య శిబిరం

ములకలపల్లి: స్థానిక మంగపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మూకమామిడి శివారులోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యాధికారి సాయికల్యాణ్ విద్యార్థులను పరీక్షించి, వైద్య చికిత్సలు అందించారు. ముగ్గురు జ్వరపీడితులను గుర్తించి, మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. హెచ్‌ఈఓ రామకృష్ణ, హెచ్‌వీ శ్రీకృష్ణ, ధనలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ పూజాప్రసన్న, ఏఎన్‌ఎం అనిత, ఆశాలు పాల్గొన్నారు.

ఉత్పత్తిలో ఆదర్శంగా నిలుద్దాం

మణుగూరుటౌన్: సమష్టి కృషితో రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి పాటుపడుదామని, ఇతర ప్రభుత్వ–ప్రైవేట్ సంస్థలకు ఆదర్శంగా నిలుద్దామని మల్టీ డిపార్ట్‌మెంట్ బృందం కన్వీనర్, ఏరియా జీఎం దుర్గం రాంచందర్ అన్నారు. మన సంస్థ మన గని మన బాధ్యతలను వివరించే మల్టీ డిపార్ట్‌మెంటల్ బృందం ఆధ్వర్యంలో 26 నుంచి 28 వరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం కేసీహెచ్‌పీలో గురువారం పీకే ఓసీ–2లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 2024–25 సంవత్సరంలో కంపెనీ సాధించిన లాభ నష్టాలు, భూగర్భగనుల భారీ యంత్రాల వినియోగం, బొగ్గు నాణ్యత మార్కెట్ సవాళ్లు తదితర అంశాలను వివరించారు. అధికారులు, కార్మికులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అధికారులు శ్రీనివాసచారి, శ్రీనివాస్, రాంబాబు, లక్ష్మీపతిగౌడ్, రమేశ్, అనురాధ, శివప్రసాద్, వీరభద్రుడు, సురేశ్, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు, లింగబాబు, నరేశ్ పాల్గొన్నారు.

యూరియా కొరతపై నిరసన

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేసి, కొరతను నివారించాలని డిమాండ్ చేస్తూ.. సీపీఐ, దాని అనుబంధ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. తహసీల్దార్ కార్యాలయాలకు వరకు ర్యాలీ చేపట్టి అక్కడ ఆందోళన చేశారు. కార్యాలయ అధికారులకు వినతిపత్రాలు అందించారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రానికి రావాల్సిన 10 మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్రం సరఫరా చేస్తామని చెప్పి సగం మాత్రమే అందించిందని విమర్శించారు. – సాక్షి నెట్‌వర్క్



మణుగూరుటౌన్: తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ నేతలు



ములకలపల్లి: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



దుమ్ముగూడెం: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

కొలువుదీరిన గణనాథులు

వినాయక చతుర్థిని పురస్కరించుకుని బుధవారం వేడుకలు మొదలయ్యాయి. వాడవాడలా.. విభిన్న ఆకృతుల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గణనాథులను ప్రతిష్ఠించారు. పూలు, పత్రి, ఫలాలు, ఉండ్రాళ్లతో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు తమ శక్తి కొలది పూజించుకుని విఘ్నాల నుంచి కాపాడాలని వేడుకున్నారు. గణపతి మాలధారులు హోమాలు నిర్వహించారు. కాగా, అలంకరించిన మండపాలు, హోరెత్తించిన గణేషుడి పాటలతో వీధుల్లో పండుగ వాతావరణం నెలకొంది.

– సాక్షి నెట్‌వర్క్



దమ్మపేట: బంజారా కాలనీ వినాయక మండపంలో కొలువుదీరిన మట్టి గణపతి



చంద్రుగొండ: తిప్పనపల్లిలో గణనాథుడికి పూజలు చేస్తున్న మహిళలు



మణుగూరుటౌన్: మార్కెట్‌లో కొలువుదీరిన గణనాథుడు



ములకలపల్లి: బాలాజీ యూత్ ఆధ్వర్యంలోని విగ్రహం వద్ద పూజలు..



పినపాక: బిల్డింగ్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన మండపం వద్ద ఎమ్మెల్యే పాయం పూజలు..



అశ్వారావుపేటరూరల్: గణపతి హోమం నిర్వహిస్తున్న దీక్షపరులు



దుమ్ముగూడెం: లక్ష్మీనగరం ఆలయంలో ప్రతిష్ఠించిన వినాయకుడు..



గుండాల: ఆళ్లపల్లి మండలం మర్కోడులో వినాయకుడి వద్ద యువత



బూర్గంపాడు: గణపతి మండపంలో పూజలు చేస్తున్న భక్తులు



కరకగూడెంలో కొలువుదీరిన గణనాథుడి వద్ద యువకుల పూజలు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.
జి. శ్రీనివాస్, ACM - 70754 60585 లక్ష్మయ్య, ACO - 8074270476
కొత్తగూడెం యాకూబ్ పాషా - 80083 21148 భద్రాచలం ఎన్. లక్ష్మయ్య - 80742 70476
పినపాక ఎన్. లక్ష్మయ్య - 80742 70476 ఇల్లందు బి. కిషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎన్.దుర్గారాంప్రసాద్-9000327175. టోల్‌ఫ్రీ నెం.:1800 270 1083
సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24
మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600
యస్.రవిబాబు - 99516 02914
ఎన్. జయరాజు - 9652868642
కె. మధు - 97059 44416